
# శుభవార్త కథాపుస్తకం
## రెండు






ఇది నా శుభవార్త కథాపుస్తకం రెండు నా పేరు

_______________________________

నా శుభవార్త కథాపుస్తకం రెండుని నేను చదవగలను.

ఈ కథలు సృష్టికర్తయైన దేవుని పరిశుద్ధ గ్రంథంలోనివి.
ఈ కథాపుస్తకం లోని చిత్రాలన్నీ ఇండియాలోని కొండజాతి పిల్లలు వేసినవి.
శుభవార్త కథాపుస్తకం రెండు. రచనాస్వామ్యహక్కు 2016. ఇండియాలో ముద్రించబడినది.
విచారణలకై సంప్రదించండి: WBTC India, P.O. Box 8478, Bangalore 560084. Email: info@wbtcindia.com





పెద్ద, పెద్ద, పెద్ద తుపాను.........................2-15
ప్రత్యేక బహుమతి...............................16-32

# పెద్ద, పెద్ద, పెద్ద తుపాను

మన పూర్వీకుల కాలంలో...

చాలామందిని నేను చూస్తున్నాను.

చాలామందికి సృష్టికర్తయైన

దేవుడు తెలియదు.







ఒక మనిషిని నేను చూస్తున్నాను.

అతని పేరు నోవహు.

సృష్టికర్తయైన దేవునికి

నోవహు పాడుతున్నాడు.

సృష్టికర్తయైన దేవుడు ఇలా అనటం
నేను వింటున్నాను,
'నోవహూ, ఒక పెద్ద, పెద్ద, పెద్ద
ఓడను నిర్మించు.
త్వరగా, ఒక పెద్ద తుపాను వస్తోంది.







నిన్ను, నీ కుటుంబాన్ని,
జంతువులన్నిటినీ నేను రక్షిస్తాను.
త్వరగా, ఒక పెద్ద తుపాను వస్తోంది.'

నోవహు నిర్మించడం...నిర్మించడం...
నిర్మించడం నేను చూస్తున్నాను.
త్వరగా, ఒక పెద్ద తుపాను వస్తోంది.








సృష్టికర్తయైన దేవుడు ఇలా అనటం
నేను వింటున్నాను, ‘నోవహూ,
నీవు, నీ కుటుంబం, జంతువులన్నీ
పెద్ద, పెద్ద, పెద్ద ఓడలోకి వెళ్లండి.
త్వరగా, ఒక పెద్ద తుపాను వస్తోంది.’



నోవహు, అతని కుటుంబం మరియు
జంతువులన్నీ పెద్ద, పెద్ద, పెద్ద
ఓడలోకి వెళ్లటం నేను చూస్తున్నాను.









నీళ్లు పైకి...పైకి...పైకి వస్తున్నాయి.
భూమి వరదలు...వరదలు...
వరదలతో నిండుతోంది.

పెద్ద, పెద్ద, పెద్ద ఓడ లోపల
నోవహు, అతని కుటుంబం
మరియు జంతువులన్నీ విశ్రాంతి
తీసుకుంటున్నాయి...విశ్రాంతి
తీసుకుంటున్నాయి...విశ్రాంతి
తీసుకుంటున్నాయి.








పెద్ద తుపాను ఆగిపోతోంది...ఆగిపోతోంది...
ఆగిపోతోంది.
నీళ్లు కిందికి...కిందికి...కిందికి
తగ్గిపోతున్నాయి.



సృష్టికర్తయైన దేవుడు ఇలా అనటం
నేను వింటున్నాను, 'నోవహూ,
నీవు, నీ కుటుంబం మరియు
జంతువులన్నీ పెద్ద, పెద్ద, పెద్ద
ఓడలోనుండి బయటకు రండి.'







నోవహు, అతని కుటుంబం మరియు
జంతువులన్నీ పెద్ద, పెద్ద, పెద్ద
ఓడలోనుండి బయటకు రావటం
నేను చూస్తున్నాను.

ఆకాశంలో ఒక రంగుల పట్టీ మెరుస్తూ...
మెరుస్తూ...మెరుస్తూ ఉండటం
నేను చూస్తున్నాను.





సృష్టికర్తయైన దేవుడు ఇలా
అనటం నేను వింటున్నాను,
'నేను మిమ్మల్ని రక్షిస్తాను.
మీరు నన్ను కనుగొంటారు.'
సృష్టికర్తయైన దేవుడు వస్తున్నాడు.

# ప్రత్యేక బహుమతి

చాలా ఏళ్లు గడిచాయి...

ఒక మనిషిని నేను చూస్తున్నాను.

అతని పేరు అబ్రాహాము.







సృష్టికర్తయైన దేవుడు ఇలా అనటం
నేను వింటున్నాను,
'అబ్రాహామూ, నీ పిల్లలద్వారా,
చాలామందిని నేను రక్షిస్తాను.'

అబ్రాహాముకు భార్య ఉండటం
నేను చూస్తున్నాను.
ఆమె పేరు శారా.
అబ్రాహాము శారాలకు పిల్లలు లేరు.








అబ్రాహాము ఇలా అనటం
నేను వింటున్నాను,
'సృష్టికర్తయైన దేవుడు
దేనినైనా చేయగలడు.'

శారా మరచిపోతోంది...మరచిపోతోంది...
మరచిపోతోంది.

అబ్రాహాము ఇలా అంటున్నాడు,
'సృష్టికర్తయైన దేవుడు
దేనినైనా చేయగలడు.'







చాలా ఏళ్లు గడిచాయి.
సృష్టికర్తయైన దేవుడు
దేనినైనా చేయగలడు.

అబ్రాహాము, అతని భార్య శారాను
నేను చూస్తున్నాను.
వారికి ఒక కొడుకు ఉన్నాడు.
అతని పేరు ఇస్సాకు.
అబ్రాహాము, శారా, ఇస్సాకు
పాడుతున్నారు...పాడుతున్నారు...
పాడుతున్నారు.








సృష్టికర్తయైన దేవుడు ఇలా
అనటం నేను వింటున్నాను,
'అబ్రాహామూ, నీ కొడుకు
ఇస్సాకును నాకు బలి ఇవ్వు.'

అబ్రాహాము తన కొడుకు
ఇస్సాకును ప్రేమించాడు.
ఇస్సాకు తన నాన్న
అబ్రాహామును ప్రేమించాడు.








వాళ్లిద్దరు కలిసి కొండ
పైకి...పైకి...పైకి నడుస్తున్నారు.

ఇస్సాకు ఇలా అనటం
నేను వింటున్నాను,
'నాన్నా, సృష్టికర్తయైన
దేవునికి బలి ఇవ్వడానికి
గొఱ్ఱెపిల్ల ఏది?'







అబ్రాహాము ఇలా అనటం
నేను వింటున్నాను,
'సృష్టికర్తయైన దేవుడే బలి
ఇవ్వడానికి గొఱ్ఱెపిల్లనిస్తాడు.'

అబ్రాహాము ఇలా అంటున్నాడు,
'సృష్టికర్తయైన దేవుడు
దేనినైనా చేయగలడు.'








ఇస్సాకు బలిపీఠం పైకి ఎక్కటం
నేను చూస్తున్నాను.
అబ్రాహాము తన కత్తిని పైకెత్తటం
నేను చూస్తున్నాను.



అబ్రాహాము ఇలా అంటున్నాడు,
'సృష్టికర్తయైన దేవుడు
దేనినైనా చేయగలడు.'







సృష్టికర్తయైన దేవుడు ఇలా
అనటం నేను వింటున్నాను,
'అబ్రాహామూ, ఆగు!
నేను ఇస్సాకు బతకాలనుకుంటున్నా!
నేను ఇచ్చే గొఱ్ఱెపిల్లను బలి ఇవ్వు.'

సృష్టికర్తయైన దేవుడు ఇలా అనటం
నేను వింటున్నాను,
'అబ్రాహామూ, నీ పిల్లలద్వారా,
చాలామందిని నేను రక్షిస్తాను.'

సృష్టికర్తయైన దేవుడు వస్తున్నాడు.

